ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

బుధవారం 25 మార్చి 2026
సంపుటి: 28 సంచిక: 04
Wednesday 25 march 2026
Vol.No 28 Issue No .04
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## త్వరలో 'సాదాబైనామా'
# పరిష్కారం

- కొనుగోలుదారు అఫిడవిట్ ఇస్తే సరిపోతుంది
- దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీ.ఓ. 76
- శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్,మార్చి24: రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మిగతా 2లో..

# మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

- క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు
- క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు
- హిందువుల,సిక్కు బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు
- ఎపి హైకోర్టు తీర్పును సమర్ధించిన సుప్రీం కోర్టు




న్యూఢిల్లీ,మార్చి24 : మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల మిగతా 2లో..

## జిహెచ్‌ఎంసి అభివృద్ధికి ప్రణాళికలు

- రూ.15 వేల కోట్లు నిధులు మంజూరు
- మేడ్చెల్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న మల్లారెడ్డి
- అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,మార్చి24 :బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిన పనులకు తాము నిధులు మంజూరు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మున్సిపల్ మిగతా 2లో..

## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

- పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు
- ముందుకు వచ్చిన మహింద్రా తదితర కంపెనీలు
- రవాణామంత్రిపొన్నంప్రభాకర్



హైదరాబాద్,మార్చి24 : హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) మిగతా 2లో..

# క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తం అవసరం

- వ్యాధి లక్షణాలు గుర్తించి చికిత్స తీసుకోండి
- ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తోంది
- నాపా ప్రతినిధుల అవేర్‌నెస్ కార్యక్రమం అభినందనీయం
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్,మార్చి24 : క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఇది సమాజానికి పట్టిన చీడ అన్నారు. కేం÷-దర రాష్ట్ర ప్రభుత్వాలు క్షయవ్యాధి న ఇవారణకు అనేక చర్యలు తీసుకుంటున్నా..మళ్లీ ఇది విజృంభించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. క్షయ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తోందని అన్నారు. అంతర్జాతీయ క్షయ దినోత్సవాన్ని మిగతా 2లో..

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

- కోవిడ్ తరహా సంక్షోభం
- నేడు అఖిలపక్షంతో ప్రభుత్వం భేటీ ?



న్యూఢిల్లీ,మార్చి24 :పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల అంశంపై సమీక్ష నిర్వహించే నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించిన విషయం మిగతా 2లో..

## కేటాయింపులు బారెడు... ఖర్చులు మూరెడు



హైదరాబాద్,మార్చి24:
- పాలనపై పట్టులేకనే ఈ గందరగోళ పరిస్థితులు
- మోదీని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయండి
- రాష్ట్ర బడ్జెట్ పై ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఇంట్రెస్టింగ్ కామెంట్స్

మిగతా 2లో..

## నిరంతర యజ్ఞంలా
# సీఎం కప్

- తెలంగాణ మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తాం
- క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తాం
- రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి




హైదరాబాద్,మార్చి24 : తెలంగాణ మట్టి లోని మాణిక్యాల క్రీడా ప్రతిభను సానపెట్టేందుకే సీఎం కపూర్ పోటీ నిర్వహించామని ఇది ఒక నిరంతర కార్యక్రమంలో గా కొనసాగిస్తామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఎల్బీ ఇండోర్ స్టేడియంలో రెండవ విడత సీఎం కప్ పోటీల ముగింపు ఉత్సవాలు రాష్ట్ర స్థాయి వివరాలు ఛాంపియన్షిప్ టీమ్లకు ప్రోసీల బహుకరణ మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మిగతా 2లో..



## జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

- పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్
- నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి
- తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన
- నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు

జగిత్యాల,మార్చి24 : తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు మిగతా 2లో..

# దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

- వారికి ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది
- దివ్యాంగులకు మద్దతుగా నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,మార్చి24: దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మిగతా 2లో..

## సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

- అమరావతిలో ఫిలిం సిటీ వ్యవహారాలపై చర్చ



అమరావతి,మార్చి24 : అమరావతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడియోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మాణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ బృందం నేరుగా వెలగపూడిలోని సచివాలయానికి వెళ్లి మిగతా 2లో..

## పునర్విభజనతో మరిన్ని అవకాశాలు

- పునర్విభజనపై వాస్తవిక దృక్పథంతో ముందుకు వెళ్దాం
- గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవ్వండి
- నిలబడిన ప్రతి చోటా జనసేన జెండా ఎగిరేలా కష్టపడండి
- నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి
- వారంలో ఒకరోజు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం తప్పనిసరి
- పార్టీ బలంగా ఉంటేనే ప్రజాప్రతినిధులు బలంగా ఉంటారు
- పార్టీ నేతలకు జనసేనాని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం



విజయవాడ,మార్చి24 : నియోజకవర్గాల పునర్విభజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతాయని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు,

## గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

- అసెంబ్లీ గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన



హైదరాబాద్,మార్చి24 : రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవే ప్లకార్డులతో అసెంబ్లీకి మిగతా 2లో..



## రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

- అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు
- ఏప్రిల్ మొదటివారంలో తిరిగి సమావేశం

హైదరాబాద్,మార్చి24 : హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో ఈ రోజు రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచారపౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో-చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన మిగతా 2లో..

# టూరిజం అభివృద్ధి కి తగు నివేదికలు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 24;విజన్ ఆంధ్ర ప్రతినిధిమంగళవారం: కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా పర్యటక అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించి టూరిజం మాస్టర్ ప్లాన్ లో భాగంగా , జిల్లాలోని అన్ని చారిత్రక దేవాలయాలను, పురాస్తు కట్టడాలను, ప్రకృతి అందాలకు కొలువైన ఏటూరు నాగారం, తాడ్వాయి, ప్రపంచ ప్రఖ్యాత గాంచిన రామప్ప ఆలయం, మేడారం , గోదావరి నదీ తీరం, జల విహారాలు, తరితర ప్రాంతంలో పర్యాటక మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సమావేశం లో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, టూరిజం మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడే పుట్టిన పిల్లలకు మంచి వైద్యం అందించాలీ

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 24;విజన్ ఆంధ్ర ప్రతినిధిమంగళవారం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తనిఖీ చేసి అన్ని వార్డులను సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను, ఆసుపత్రి పరిసరాలు, శుభ్రతను పరిశీలించారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న నిర్మాణ, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవలు మెరుగ్గా ఉండాలన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దళితులు



ములుగు మార్చి 24;విజన్ ఆంధ్ర ప్రతినిధి అసెంబ్లీ సమావేశం లో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులకు 5 లక్షల జీవిత బీమా ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ములుగు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం చేసిన దళిత సంఘ నాయకులు ముఖ్యఅతిథిగా ములుగు మున్సిపల్ చైర్మన్ చింతనపుల చంద్రకళ బిక్షపతి,గ్రంథాలయం చైర్మన్ బానోతు రవిచందర్,భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను రవి,నలువాళ రాజ్ కుమార్, కనకం దేవదాస్,దళిత సంఘాల నాయకులు తదితరులు శ్రీ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత పిడుగు వెంకటేష్ మరణం తీరని లోటు : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

## మృతుడి కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం అందజేత



మల్కాజిగిరి, మార్చి 24, (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ నేత పిడుగు వెంకటేష్ మరణం తీరని లోటు అని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సోమవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్లో ఉన్న మృతుడి నివాసానికి వెళ్ళి , వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం మృతుడి కుటుంబీకులకు మైనంపల్లి హనుమంతరావు తన సొంతంగా రూ 2 లక్షల నగదు ఆర్థిక సాయంగా అందచేశారు. ధైర్యంగా ఉండాలని, భవిష్యత్ లో మీకు ఎలాంటి కష్టం వచ్చిన తాను తప్పకుండా సాయం చేస్తానని హనుమంతరావు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు బీ కే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ప్రభుత్వం
సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ
ఆఫ్ టి.జి. లిమిటెడ్ (TGSPDCL)
నం.14/2025-26
టెండర్ నోటీసు
హబ్సిగూడ సర్కిల్ పరిధిలోని కీసర డివిజన్, ఘట్‌కేసర్ సబ్-డివిజన్‌లోని నారపల్లి సెక్షన్‌కు చెందిన మేడిపల్లి, పర్వతపూర్ రోడ్డులోని సర్వే నెం. 62/3 వద్ద ఉన్న రాచకొండ పోలీస్ కమిషనరేట్ కు క్యాపిటల్ వర్క్స్ (SC కేటగిరీ) కింద, 550KW కనెక్టెడ్ లోడ్ (CL) మరియు 250 KVA కాంట్రాక్ట్ గరిష్ట డిమాండ్ (CMD)తో 11KV HT విద్యుత్ సరఫరా విస్తరణ పనుల కోసం (Spec.No.T.O. 21/2025-26) అనుభవం ఉన్న వివిధ కాంట్రాక్టర్ల నుండి TGSPDCL టెండర్లను ఆహ్వానిస్తోంది.
మరిన్ని వివరాల కోసం, దయచేసి
www.tgsouthernpower.com వెబ్‌సైట్‌ను సందర్శించండి.
Sd/
(పి. వెంకన్న)
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్, హబ్సిగూడ సర్కిల్.
DIPR RO NO.17546-PP/CL/ADVT/1/2025-26 DT: 24-3-2026

# రుద్రూర్ మండల కేంద్రంలో భారీ రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ మార్చ్ 24:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లాలోమంగళవారం ఉదయం 11:15 నిమిషాలకు సమయంలో రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జె.ఎం.సీ కాలనీ వద్ద లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు.బోధన్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న, ఆర్టీసీ బస్సు టీజీ 16 జెడ్ 0102 నంబరు ఆర్టీసీ బస్సు మిరుగా వస్తున్న లారీ నెంబర్ టీఎస్ 22 టి 3348 గల లారీ ని అతివేగంగా బస్సు ఢీ కొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 18 మందికి గాయాలయ్యాయి. హుటాహుటిన నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సంఘటన స్థలానికి చేరుకొని, క్షతగాత్రులను అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి బోధన్ కు తరలించాలని, ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అనంతరం సంఘటనకు సంబంధించినటువంటి పూర్తి వివరాలను తెలుసుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా, తీసుకోవాల్సిన జాగ్రత్తలు రోడ్ స్టాపర్లు , రోడ్డు డివైడర్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ట్రాఫిక్ ను నియంత్రించి వాహనాలను జెసిబి సహాయంతో ,పక్కకు తరలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి బోధన్ అత్యవసర వైద్య సేవలు అందించడం జరుగుతుంది. మెరుగైన వైద్య సేవల కోసము క్షతగాత్రులను నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బోధన్ ఎసిపి పి .శ్రీనివాస్ , బోధన్ రూరల్ సీఐ విజయబాబు , రుద్రూర్ ఎస్సై సాయన్న , సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ఆర్టీసీ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు గలరు.

# వేసవి తీవ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, మార్చి 24 :(విజన్ ఆంధ్ర )వేసవిలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత, చేపట్టాల్సిన జాగ్రత్త చర్యలపై ఆయా శాఖల వారీగా అధికారులకు బాధ్యతలు పురమాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ నేతృత్వంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీని సైతం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈసారి వేసవి సీజన్లో సాధారణం కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉందని వస్తున్న హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వేసవిలో కార్మికులు, ప్రజలు భారీ ఉష్ణోగ్రతల వల్ల వడగాడ్పులకు లోనై ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. లేబర్ అడ్డాలు, పని ప్రదేశాలను గుర్తించి తాగునీరు అందుబాటులో ఉంచాలని, అన్ని బస్తీ దవాఖానాలు, పీ.హెచ్.సీ, సీ.హెచ్.సీలలో రెట్టింపు స్థాయిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను నిల్వ ఉండేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య, ఉపాధి హామీ, పర్యావరణ, పంచాయతీరాజ్, కార్మిక తదితర శాఖలు వడదెబ్బ నివారణపై కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని అన్నారు. గురుకులాలు, వసతి గృహాలలో ఎండ తీవ్రతపై అవగాహన కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాకుండా చూడాలని, ఒకవేళ అత్యవసరం అయితే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాధారణానికి మించి వేసవి ఉష్ణోగ్రతలు ఉన్న సమయాలలో ఏమి చేయాలి.. ఏమి చేయకూడదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. ప్రధానంగా వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలు, వివిధ పరిశ్రమలలో పని చేసే వారు, భవన నిర్మాణ రంగ కార్మికులు తదితరులు ఎండలో పని చేయాల్సి రావడం వల్ల ఎక్కువగా వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున అలాంటి వారందరికీ తగు సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వడదెబ్బ నివారణ కోసం పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ కరపత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందింపజేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వారు పని చేసే ప్రదేశాల్లో నీడను అందించేందుకు టెంట్లు ఏర్పాటు చేయాలని, కూలీలు తప్పనిసరిగా తమ వెంట తాగునీటిని తెచ్చుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా వడదెబ్బతో ప్రజలు ఇబ్బందులు, అనారోగ్యాల బారిన పడకుండా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు

# అసెంబ్లీ సీఎం చాంబర్లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రాజ్యసభ MP ఆర్ కృష్ణన్న పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి : అసెంబ్లీ సీఎం ఛాంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసిన బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,పలు విషయాలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగస్తులు రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రైతాంగ సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి గారికి వివరించడం జరిగింది రాజ్యసభ వీూ టైగర్ ఆర్ కృష్ణన్న, ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, నీలా వెంకటేష్,జిల్లపెల్లి అంజి, పి సతీష్,

# బీఆర్ఎస్ కు డాక్టర్ ఎంఏ వాహబ్ గుడ్ బై... కాంగ్రెస్ లో చేరిక

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటం సంతోషకరం : మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, మార్చి 24, (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మల్కాజిగిరి నియోజక వర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటం సంతోషమనిమైనంపల్లి హన్మంతరావుఅన్నారు. కాకతీయ నగర్ 187 డివిజన్ అంబేద్కర్ నగర్ లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ ఎంఏ వాహబ్ మంగళవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హనుమంతరావు, ఆయన మెడలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. అనంతరం డాక్టర్ ఎంఏ వాహబ్ మాట్లాడు తూ..కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చాలా మంచిగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తూ నిజమైన ప్రజాప్రభుత్వ పాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారని కొనియాడారు. మల్కాజిగిరిలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. రెండు ఏళ్ళుగా మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి కానరావడం లేదని, మైనంపల్లి హనుమంతరావుతోనే మల్కాజిగిరి అభివృద్ధి సాధ్యమని భావించి




తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ వద్దు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ముద్దు ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై చేరుతున్నట్లు చెప్పారు.తనను కాంగ్రెస్ లో చేర్చుకున్న మైనంపల్లి హనుమంతరావు కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# దివ్యాంగులను విస్మరిస్తున్న ప్రభుత్వం

## ఇది ప్రజా పాలన కాదు..ప్రజా వ్యతిరేక పాలన.. దివ్యాంగుల ఛలో అసెంబ్లీ ముట్టడికి బీజేపీ ఎమ్మెల్యేల మద్దతు.. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త



నిజామాబాద్ మార్చ్ 24: (విజన్ ఆంధ్ర )దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. అన్ ఎంప్లాయిడ్ డిసేబుల్డ్ అసోసియేషన్ ఆఫ్ యూత్ మంగళవారం నిర్వహించిన ఛలో అసెంబ్లీ ముట్టడికి బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ..వికలాంగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్లు గడిచినా..మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీ ల అమలు ఎలాగో పూర్తి స్థాయిలో జరగడం లేదు, కనీసం వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రధానంగా వారికి స్కూటీ అందజేస్తామని చెప్పి విస్మరించారన్నారు. స్వయం ఉపాధి కింద ఇస్తున్న రూ.50 వేల ఋణం ఏమాత్రం సరిపోవడం లేదని, దీన్ని 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ముందు పోలీసులు అడ్డుకోవడం తో స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, రామారావు పటేల్ తో కలిసి గన్ పార్క్ అమరవీరుల పార్క్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

## పల్పనూర్ నాలుగో వార్డ్ గ్రామపంచాయతీ సభ్యులు హరీష్



(విజన్ ఆంధ్ర ):హత్నూర స్థానిక సంస్థ ఎన్నికల్లో నాలుగో వార్డ్ ప్రజానీకానికి ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని పల్పనూర్ గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ సభ్యులు హరీష్ అన్నారు ఈ సందర్భంగా నాలుగో వార్డ్ సభ్యుడు హరీష్ మాట్లాడుతూ నాలుగో వార్డ్ లో మట్టి రోడ్స్ నిర్మాణం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు అంతేకాకుండా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి సహకారంతో నాలుగో వార్డ్ లో సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేస్తానని ఆయన తెలిపారు నాలుగో వార్డ్ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న తన దృష్టికి తేవాలని ఆయన తెలిపారు నాలుగో వార్డ్ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని నాలుగో వార్డ్ గ్రామపంచాయతీ సభ్యులు హరీష్ తెలిపారు

# కాంగ్రెస్ పార్టీలోనే మీ అందరికీ మంచి భవిష్యత్

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, మార్చి 24, (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీలోనే మీకు అందరికీ మంచి భవిష్యత్ ఉంటుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. మల్కాజిగిరి 183 డివిజన్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు రవీందర్, రామ్, శ్యామ్,పార్థసారథి,రామచందర్,శివ,కుమార్, ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు వారందరి మెడలో కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు సిరిగిరి నరసింగరావు,జీడి సత్యనా రాయణ,వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్,గుండా నిరం జన్, యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు జీడి చరణ్జిత్ గౌడ్, కొండా గౌడ్,భాస్కర్, మహేందర్ గౌడ్,రాజు యాదవ్,పార్థసారథి, అరుణ్ గోగీకర్,సిరిగిరి సందీప్,రాజు గుప్తా, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

## అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు ఏప్రిల్ మొదటివారంలో తిరిగి సమావేశం కానున్న కమిటీ.

హైదరాబాద్, మార్చి 24:హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో ఈ రోజు రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ (ఎస్ఎంఏసీ స్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ) సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచారపౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో-చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు.జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు.అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని వచ్చే నెల మొదటివారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)' ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆమోదం తెలుపుతుందని వెల్లడించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు.సమాచారపౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్ పాటు ఇతర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు

## జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ములుగు మార్చి 24 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ -క్షయ వ్యాధి దినోత్సవం, 'క్షయ వ్యాధి -ముక్తభారత్ రెండవ విడత ' ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం సమావేశం డి ఎం హెచ్ ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవును-టిబినీ మనం అందరం అంతం' చేయవచ్చు అనే ఈ సంవత్సర- అనే నినాదంతో "ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన గ్రామాలలో క్షయ వ్యాధి నిర్ధారణ, వ్యాధి అరికట్టే చర్యలు, వ్యాధి చికిత్స పట్ల విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులును ఆదేశించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో గ్రామాలలోని ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమాజంలోని ప్రతి ఒక్కరు తమ విధిగా ముందుకు వచ్చి, క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పాలుపంచు కున్నప్పుడే క్షయ రహిత జిల్లాగా ములుగు మారుతుందని తెలిపారు.

# జిల్లాలో 100 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24, (విజన్ ఆంధ్ర): టీబీ రహిత ఆదిలాబాద్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కలవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన "టీబీ ముక్త్ భారత్ అభియాన్" 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని, స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా పలువురు టిబి వ్యాధిగ్రస్తులు వారి అనుభవాలను, అభిప్రాయాలను కార్యక్రమంలో వెల్లడించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 24 గ్రామాలను ఇప్పటికే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించామని, ఇందులో రెండు ఏళ్లుగా టీబీ కేసులు లేని టక్కుగూడ గ్రామానికి 'సిల్వర్ మెడల్' లభించిందని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి మరిన్ని గ్రామాలు గోల్డ్ మెడల్ సాధించే దిశగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం కీలకమని, దగ్గు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ నుండి పూర్తిగా



కోలుకోవచ్చని భరోసా ఇచ్చారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం అధునాతన 'హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే' యంత్రాలను అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామాల్లోనే పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా సామాజిక అంశాలపై సైతం దృష్టి సారించాలని, జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టి 'బాల్య వివాహ రహిత పంచాయతీలు'గా తీర్చిదిద్దాలని సర్పంచులకు సూచించారు. అలాగే, మహిళలందరికీ సమగ్ర ఆరోగ్య పరీక్షల కోసం త్వరలోనే ప్రత్యేక హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. మూఢనమ్మకాలను నమ్మకుండా, వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని ప్రజలను కోరారు. అనంతరం పలువురు టిబి వ్యాధిగ్రస్థులకు కళావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిక్షయ్ మిత్ర కిట్ లను, టిబి నియంత్రణకు కృషి చేసిన సర్పంచ్ లకు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంస పత్రాలను అందజేశారు. తదుపరి టిబి నియంత్రణ అవగాహన ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకోవాలని, రెఫరల్ కేసులను నిరంతరం పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్యాధికారులు సాధన, మనోహర్, టిబి ప్రోగ్రామ్ అధికారి సుమలత, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో గోపాల కృష్ణ రెడ్డి, కళావతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అశోక్, వైద్యులు, రోగులు, ఆయా సర్పంచ్లు రంజన, లక్మీ , కోమల్, లత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు 2026-27 కు సంబంధించి నోటిఫికేషన్ విడుదల..

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24, (విజన్ ఆంధ్ర) :ఒకటో తరగతిలో ప్రవేశానికి 6 నుంచి 8 ఏళ్ల వయసులోపు విద్యార్థులు ఇందుకు అర్హులు. విద్యార్థులు ఆన్లైన్ ద్వారా admission.kvs.gov.in అనే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఎంపిక తొలి జాబితాను ఏప్రిల్ 9న విడుదల చేయనున్నారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 2వ తేదీ వరకు గడువు ఉంది. 2 వ తరగతి నుండి 9 తరగతి (క్లాస్ 2 9 ) ప్రవేశాల ఖాళీల వివరాలు–మార్చి 31న పాఠశాల వెబ్‌సైట్ మరియు నోటీస్ బోర్డులో ప్రదర్శించబడతాయి. మరిన్ని వివరాలకు, పాఠశాల వెబ్‌సైట్‌ను సందర్శించండి.లేదా కేంద్రీయ విద్యాలయాన్ని నేరుగా సంప్రదించండి అని కె వి ఆదిలాబాద్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ కోరారు

# జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఆడే గజేందర్



నేరడిగొండ,మార్చి 24, (విజన్ ఆంధ్ర):బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మంగళ వారం హైదరాబాద్‌లో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. బోథ్ పట్టణ కేంద్రంలో ఫైర్ స్టేషన్ మంజూరు కోసం మంత్రి చేసిన కృషికి కృతజ్ఞతగా ఆడే గజేందర్ ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, బోథ్ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు. ఫైర్ స్టేషన్ ఏర్పాటు ద్వారా అత్యవసర సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వచ్చి ప్రజలకు ఉప యోగపడుతాయని తెలిపారు... ఆయన వెంట నాయకులు తుల అరుణ్,జెల్కె పాండురంగ్, భూమన్న తదితరులు ఉన్నారు

# ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

## కక్షిదారులకు సత్వర న్యాయం

## జిల్లా ఎస్పీ డి.జానకి




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 24 విజన్ ఆంధ్ర జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డి జానకి సూచించారు.జిల్లా ప్రజలు ఎంతో కాలంగా న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్న కక్షిదారులకు త్వరితగతిన పరిష్కారం కోసం ఈనెల 28న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, కోర్టుల పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. తక్కువ ఖర్చుతో, త్వరితగతిన న్యాయం పొందేందుకు ఇది ఉత్తమ మార్గమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.

ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు పాల్గొని తమ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు వంటి అంశాలను లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకునే మంచి అవకాశం ఇదని, శాంతియుతంగా ఇరు పక్షాల అంగీకారంతో సమస్యలు పరిష్కారం అయ్యే విధానం లోక్ అదాలత్ అని తెలిపారు.కోర్టుల్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# హాస్టళ్లలో కలుషిత ఆహారంపై రాజీ పడొద్దు

**అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్**

**ముందస్తు చర్యలతో విద్యార్థుల ఆరోగ్యం కాపాడాలి**

**నాణ్యమైన భోజనం అందించని వారిపై కఠిన చర్యలు**

**వసతి గృహాలు, పాఠశాలలపై నిరంతర నిఘా**

వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాలయాల్లో విద్యార్థులు కలుషిత ఆహారం బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం తన ఛాంబర్ లో అన్ని సంక్షేమ శాఖల అధికారులు, కే.జి.బి.వి., ఫుడ్ సేఫ్టీ అధికారితో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, కే.జి.బి.వి లు, పాఠశాలల్లో తిరిగి అక్కడ వాడుతున్న ఆహార పదార్థాలు, తాగు నీరు, పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఆహార పదార్థాల నమూనాలను తీసుకొని ఫుడ్ సేఫ్టీ అధికారికి పరీక్షల నిమిత్తం పంపించాలని సూచించారు. ఎక్కడైనా విద్యార్థులు కలుషిత ఆహారం తిని అనారోగ్యానికి గురయ్యారని తెలిసిందే సంబంధిత శాఖ అధికారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని




హెచ్చరించారు. సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు ప్రతిరోజు ఒక మండలానికి పర్యటించి అక్కడ ఉన్న ఆయా పాఠశాలలు సంక్షేమ హాస్టల్లో ఆహార పదార్థాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు పెట్టే మాంసకృత్తులు సైతం నాణ్యతగా ఉన్నాయా లేవా అనేది పరిశీలించాలని, ఎక్కడైనా గడువు తీరిన ఆహార పదార్థాలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్, ఆయా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

## జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల మార్చి 24 (విజన్ ఆంధ్ర): ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, సులభంగా పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2026 మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను పరస్పర రాజీ ద్వారా తక్కువ సమయంలో పరిష్కరించుకునే వీలు ఈ వేదిక ద్వారా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.లోక్ అదాలత్ ద్వారా చిన్న చిన్న వివాదాలు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, కుటుంబ సమస్యలు వంటి అనేక అంశాలను సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా ప్రజలు కోర్టు చుట్టూ తిరిగే ఇబ్బందులు తగ్గి, సమయం, వ్యయం రెండూ ఆదా అవుతాయని ఆయన వివరించారు. అదేవిధంగా లోక్ అదాలత్ ఒక శాంతియుత, రాజీ విధానంలో జరిగే పరిష్కార ప్రక్రియ కావడంతో ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ విధానం ద్వారా కోర్టు కేసులు త్వరగా ముగిసి, ప్రజల్లో పరస్పర సౌహార్ద వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించుకునేం దుకు ఈ అవకాశాన్ని ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేస్తూ, జిల్లా ప్రజలు జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని తమ సమస్యలకు శాంతియుత పరిష్కారం పొందాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# అందర్ బంద్‌లోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24, (విజన్ ఆంధ్ర) : మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం భీంపూర్ మండలం అందర్ బంద్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, సరుకు నిల్వల గది, భోజన శాల, వసతి గృహాలను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఎప్పటికపుడు రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆర్ఓ ప్లాంట్ నీటి నాణ్యతను క్వాలిటీ మీటర్ తో కొలిచి చూశారు. స్టోర్ రూమ్ లో బియ్యం,గుడ్ల నాణ్యతను పరిశీలించి నాణ్యత లేని వాటిని తిరిగి పంపించాలని ఆదేశించారు. అనంతరం ఆర్.బి.ఎస్.కె వైద్య బృందం అధికారులను విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ రమేష్, హెచ్ డబ్ల్యు ఓ జ్ఞానేశ్వర్, ఆర్ బి ఎస్ కే వైద్యులు,సిబ్బంది , ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని 2,155 కీ"మీ బైక్ యాత్ర

## చైనా బార్డర్ లో బిఆర్ఎస్ జండాను ఎగురవేసిన రేగోడ్ యువకుడు రాచోటి నిఖిల్.



అందోల్ /మెదక్ మార్చి 24(విజన్ ఆంధ్ర ): అందోల్ నియోజకవర్గం రేగోడ్ గ్రామానికి చెందిన యువకుడు రాచోటి నిఖిల్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై అభిమానంతో 2.155 కీ"మీటర్ల బైక్ యాత్రను చేసి చైనా బార్డర్ లో బిఆర్ఎస్ జండాను ఎగురవేశాడు.ఈ సందర్భంగా మంగళవారం "విజన్ ఆంధ్ర" తో నిఖిల్ మాట్లాడుతు ఈ నెల 09 న బైక్ పై యాత్రను ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ సిమ్లా లోని జాకో ఆంజనేయ స్వామి దేవాలయం తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేసిఆర్ మళ్ళీ సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుండి చైనా బాడర్ వరకు వెళ్లి బిఆర్ఎస్ గులాబీ జండాను ఎగరావేసినట్లు తెలిపాడు.

# జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ఘనంగా సామూహిక వందేమాతరం గీతాపాలన

## ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24, (విజన్ ఆంధ్ర) వందేమాతరం గీతం మన భారతీయతకు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక అంబేద్కర్ కూడలిలో డా. హెచ్.వి. వజే సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, భారతమాత చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందేమాతరం కేవలం ఒక గీతం మాత్రమే కాదని, అది మన భారతీయతకు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. వికసిత్ భారత్ 2047, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను సాధించే దిశగా అభివృద్ధి బాటలో యువత పయనించలన్నారు. వచ్చే 25 ఏళ్లలో మన దేశంతో పాటు మన రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా అగ్రగామిగా నిలవాలంటే నేటి విద్యార్థులే కీలకమని, మంచి పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునిచ్చారు. నేటి కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు, రీల్స్ కు బానిసలవున్నారని, ఫోన్లను కేవలం ఆన్లైన్ స్టడీ మెటీరియల్ వంటి మంచి పనులకే పరిమితం చేయాలని సూచించారు. అనవసరమైన సామాజిక మాధ్యమాలతో సమయాన్ని వృథా చేసుకోవద్దని, క్రమశిక్షణతో



కూడిన విద్యతో పాటు శారీరక దృఢత్వం కోసం క్రీడలపైనా దృష్టి సారించాలని విద్యార్థులకు వివరించారు.అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, విద్యార్థులతో కలిసి కలెక్టర్ సామూహిక వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో వాజే సమితి సభ్యులు ప్రఫుల్ వాజే, దేవన్న ప్రఫుల్ యాదవ్, పట్టణ ప్రముఖులు సుహాసిని రెడ్డి, వేదా వ్యాస్, దేవిదాస్ దేశ్పాండే, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, యువత, ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల విద్యార్థుల సామర్థ్యాల పెంపే లక్ష్యంగా విద్యా బోధన సాగాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా, మార్చి 24,(విజన్ ఆంధ్రా); ప్రభుత్వ బడుల్లో, విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలనే లక్ష్యంగా విద్యాబోధన సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారితో మాట్లాడుతూ, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా బడికి రావాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అన్ని శ్రద్ధగా వినాలని పేర్కొన్నారు. వేసవికాలం వల్ల మధ్యాహ్నం నుంచి పాఠశాలకు సెలవు ఉంటుందని, మధ్యాహ్నం వేళల్లో ఎండ అధికంగా ఉన్నందున విద్యార్థులు బయట తిరగకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. భోజనశాల లేదన్న విషయం విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ భోజనశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, ప్రతిరోజు విద్యార్థులందరికీ ప్రతిరోజు శుచి శుభ్రతలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు ఎటువంటి సమస్యలు కలగకుండా చూసుకోవాలని వివరించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రాంగణం



మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తయిన పరీక్షలు, ఇంకా మిగిలి ఉన్న పరీక్షల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలన్నీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. పరీక్షలపై ఎటువంటి భయం అవసరం లేదని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులతో బోర్డుపై గణితం లెక్కలను చేయించారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం నాణ్యవంతంగా ఉందని ప్రశంసించారు. మిగతా పనినంతటిని త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలన్నారు.ఈ తనిఖీలలో డీఈవో భోజన్న, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మికాంత రావు, సర్పంచ్ సాయన్న, పంచాయితీ కార్యదర్శి సౌజన్య, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# మార్చి 28న జాతీయ లోక్ అదాలత్

సిద్దిపేట , విజన్ ఆంధ్ర , మార్చి 24 : మార్చి 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ తెలిపారు. చిన్న చిన్న కంపౌండబుల్ కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతున్న ప్రజలకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. రాజీ పడదగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర రాజీ పడదగిన కేసుల్లో నిందితులు, ఫిర్యాదుదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజీ పడవచ్చని తెలిపారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ అందించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్లో రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ రాజీకి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.

## విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పరిశీలన
### మధ్యాహ్న భోజన నాణ్యతపై శ్రద్ధ వహించాలి
### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



దేవరుప్పుల, మార్చి24(విజన్ ఆంధ్ర):విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.మంగళవారం, జిల్లాలోని దేవరుప్పుల మండలం పెద్దమడ్డూర్ గ్రామ పరిధిలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లను, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలుపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.అనంతరం విరామ సమయంలో కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి రాగి జావ ఎలా ఉంది? అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని తరగతి గదులను పర్యవేక్షించి, బోధన విధానాలు, విద్యార్థుల అభ్యాసన స్థాయిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ పరిశీలనలో పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి



లింగాల ఘణపురం, మార్చి24(విజన్ ఆంధ్ర):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నెల్లుట్ల గ్రామ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూభయంకరమైన అంటువ్యాధైన టీబీ(క్షయ) దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా క్షయ వ్యాధితో మరణిస్తున్నారని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని తెలిపారు. క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం మంచిది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామర కావ్య ప్రభాకర్ ,పంచాయతీ కార్యదర్శి రౌండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎన్ ఎమ్ సంపూర్ణ, సరస్వతి, ఆశా కార్యకర్తలు, పాలకేంద్రం చెర్మన్ దామెర నాగరాజు,గ్రామ పంచాయతీ సింబ్బది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన ఓటరు జాబితా కోసమే ఎస్.ఐ.ఆర్రాజకీయ పార్టీలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (విజన్ ఆంధ్ర)ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్.ఐ.ఆర్ ను ఎన్నికల సంఘం చేపట్టిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇందుకు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులతో పాటు రాజకీయ పార్టీలు నియమించుకునే బి.ఎల్.ఎల పాత్ర కూడా కీలకమని అన్నారు. 1951 నుండి ఇప్పటివరకు 8 సార్లు ఎస్ఐఆర్ జరిగిందని చివరగా 2002 నుండి 2004 వరకు నిర్వహించారని తెలిపారు. ప్రత్యేక సమరణ ద్వారా జాబితాలో నిజమైన ఓటరు కచ్చితంగా ఉంటారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, రెండు ఓట్లు ఉన్నవాళ్ల ఓట్లు మాత్రమే తొలగిస్తారని తెలిపారు. ఎవరూ అపోహకు గురి కావద్దని సూచించారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పక నియమించుకోవాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ తరువాత ఓటు హక్కు రానివారు ఉంటే ఆక్షేపణ చేయవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.రమణారెడ్డి బిజెపి, అబ్దుల్లా అసీం, సయ్యద్ బర్కత్ అలీ, సయ్యద్, ఏఐఎంఐఎం, సాతినేని శ్రీనివాస్, బిఆర్ఎస్, ఈ.రవీందర్ ,టిడిపి, నాంపల్లి శ్రీనివాస్, బిజెపి, ఎం.వాసుదేవరెడ్డి సిపిఐఎం, రామిడి తిరుపతిరెడ్డి వి.నర్సింగం,ఐ.ఎన్.సి పాల్గొన్నారు.

# ఐఎంఏ ,శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా క్షయ వ్యాధి పై అవగాహన సదస్సు




నిజామాబాద్ మార్చ్24:( విజన్ ఆంధ్ర) ప్రపంచ క్షయ వ్యాధి ని పూర్తిగా నిర్మూలిస్తాము అనే నినాదంతో శ్రీ విష్ణు హాస్పిటల్, ఐఎంఏ నిజామాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమనేశ్వర్ ,ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆకుల ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, నగర మేయర్ ఉమారాణి రమేష్ విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం , మేయర్ కూరగాయల ఉమారాణి మాట్లాడుతూ, ఈ యొక్క క్షయ వ్యాధి పై అవగాహన నిరక్షరాస్యుల్లో నూ పారిశుద్ధ కార్మికులు , దినసరి వేతన కూలీలు సమాజంలో ఇంకొద్ది మంది ఈ వ్యాధి బారిన పడి సరైన సమయంలో డాక్టర్ల నీ సంప్రదించక వ్యాధి ముదిరిన తర్వాత డాక్టర్ దగ్గరికి వెళ్లడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా ఉండి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వలన వ్యాధి నుండి రక్షించబడతారు అని, తెలిపారు. శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ముద్రించిన అవగాహన పోస్టర్ను ఐఎంఏ కార్యవర్గంతో కలిసి పోస్టర్ను విడుదల చేశారు.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ విశాల్ ఆకుల మాట్లాడుతు ,ఈ యొక్క అవగాహన కార్యక్రమాన్ని శ్రీ విష్ణు హాస్పిటల్ , ఐఎంఏ సంయుక్తంగా నిర్వహించడం ప్రజల్లో అవగాహన కలిగిస్తుందని, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ విశాల్ ఆకుల తెలిపారు. ఈ వ్యాధి పట్ల ప్రజలందరూ తగు జాగ్రత్తలు వహిస్తూ, వ్యాధి ప్రారంభ దశలోనే గుర్తించి, ఎటువంటి అపోహలు లేకుండా వెంటనే చికిత్సను తీసుకోవాలని, సూచిస్తూ ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మంచి ఆరోగ్యము కోసం ఐఎంఏ ఎప్పుడు ప్రజలతో కలిసి నడుస్తుందని , అదేవిధంగా, ఐఎంఏ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో, మున్సిపల్ కార్మికులకు అట్లాగే, ఉద్యోగులకు మేయర్ ఉమా రాణి సూచన మేరకు రాబోవు రోజుల్లో మున్సిపల్ సిబ్బంది కి హెల్త్ క్యాంపు,అవగాహన కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహిస్తామని తెలియ జేశారు.శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమణేశ్వర్, కోశాధికారి ఐఎంఏ మాట్లాడుతూ, ఐఎంఏ , శ్రీ విష్ణు హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఈ కార్యక్రమం వలన ప్రజలకు ఒక చక్కని ఆరోగ్యకరమైన సందేశం అవగాహన తో ప్రతి ఒక్కరూ ఈ వ్యాధి బారిన పడకుండా, ముఖ్యంగా రెండు వారాలకు పైగా దగ్గు, చలిజ్వరం, ఆకలి తగ్గడం,బరువు తగ్గడం ముఖ్యంగా ఊపిరితిత్తులు వరకే కాకుండా ఈ యొక్క క్షయ వ్యాధి వెన్నుముక , శరీరంలోని కొన్ని భాగాల్లో గడ్డలుగా కనిపించడం పొట్ట,ఎముకలకు కూడా ఈ వ్యాధి రావచ్చు ఇటువంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే సంబంధిత డాక్టర్ను కలిసి చికిత్సను ప్రారంభించాలని సూచించారు.అనంతరం డాక్టర్ మోహన్ పలమనాలజిస్ట్ మాట్లాడుతూ, ఈ యొక్క దగ్గు పదిహేను రోజుల కన్నా ఎక్కువ ఉండి బాధపడితే, వెంటనే సంప్రదించడంతో తెమడ లేదా ఎక్సరే ,సిటీ స్కాన్ వంటి అవసరమైన పరీక్షలు నిర్వహించి, మరింత జటిలమైన పరిస్థితుల్లో దొరకోస్కోపి, బ్రాంకోస్కోపి వంటి పరీక్షలు బయాప్సీ వంటి పరీక్షలతో వ్యాధి నిర్ధారణ చేస్తామని, వ్యాధి తీవ్రతను బట్టి ఆరు నుండి రెండు సంవత్సరాల వరకు మందులతో వ్యాధిని పూర్తిగా నిర్మూలించే వరకు, పోషకాహారాలతో ప్రోటీన్ తో కూడిన ఆహారం బలవర్ధకమైన ఆహారంతో సరైన, సమయంలో సరైన మోతాదు తో మందులు తీసుకోవడం వలన ఈ వ్యాధి భారీ నుండి బయటపడవచ్చు అని తెలియజేశారు ఈ అవగాహనా కార్యక్రమం లో ఐఎంఏ అధ్యక్షులు విశాల్ ఆకుల ,ప్రధాన కార్యదర్శి హరీష్ స్వామి , డాక్టర్ జీవన్ రావు , శిల్ప వేణుగోపాల్ , డాక్టర్ శ్రీశైలం , డాక్టర్ వినోద్ కుమార్ , డాక్టర్ నవీన్ మాలు హాజరై, తగు సలహాలు సూచనలు ఇస్తూ ఈ యొక్క అవగాహన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా వారిచ్చిన సలహాలు సూచనలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని, తెలియజేశారు అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ కు డాక్టర్ రమేష్ , హాస్పిటల్ వైద్య బృందం శాలువా ,పూల మొక్కతో పాటుగా జ్ఞాపికను ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు హాస్పిటల్ డాక్టర్ల బృందం మరియు ఆసుపత్రి మేనేజ్మెంట్ పాల్గొన్నారు

## రైతు భరోసా నిధులను రైతులు డ్రా చేసుకునేలా పూర్తి స్వేచ్ఛనివ్వాలి:

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24, (విజన్ ఆంధ్ర) రైతు భరోసా నిధులను రైతులు డ్రా చేసుకునేలా పూర్తి స్వేచ్ఛనివ్వాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా బ్యాంక్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జిల్లా సంప్రదింపుల కమిటీ (డి.సి.సి), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ ( డిఎల్ఆర్సి ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షత నిర్వహించారు. ముందుగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్ జిల్లా నివేదిక వివరిస్తూ, ప్రయారిటీ సెక్టర్ డిపాజిట్ క్రింద రూ.4678.87 కోట్లు, ప్రయారిటీ సెక్టర్ అడ్వాన్సెస్ కింద రూ.7991.86 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి నిధుల పంపిణీలో బ్యాంకర్లు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు సృష్టించకూడదని, రైతులు తమకు కావాల్సినప్పుడు ఆ నగదును డ్రా చేసుకునేలా పూర్తి స్వేచ్ఛనివ్వాలని బ్యాంక్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆర్థిక బలోపేతానికి కొత్తగా ఏర్పడే స్వయం సహాయక సంఘాల ఖాతాలను, దివ్యాంగులు, వృద్ధులు, కిశోర బాలికల సంఘాల ఖాతాలను డిసిసిబి లోనే ప్రారంభించాలా చూడాలని సూచించారు. పర్యావరణ హిత ఇంధన వనరులను ప్రోత్సహించేందుకు 'పీఎం సూర్య ఘర్' (రూఫ్ టాప్ సోలార్), 'పీఎం కుసుమ్' పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుకు ప్రభుత్వం దాదాపు ₹78,000 వరకు సబ్సిడీ అందిస్తోందని, దీనిని బ్యాంకర్లు తమ లోన్ పోర్ట్ఫోలియోలో ముఖ్యమైన భాగంగా చేర్చుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునికతను పెంచేందుకు అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా అగ్రికల్చర్ డ్రోన్ల కొనుగోలుకు 40% సబ్సిడీ, వడ్డీ రాయితీతో కూడిన రుణాలు అందించాలని బ్యాంకర్లను కోరారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి పథకం కింద టైలరింగ్, మగ్గం పని, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, జనపనార సంచుల తయారీ వంటి అంశాల్లో శిక్షణ పొందిన వారికి బ్యాంకులు ఆర్థికంగా అండగా నిలవాలని సూచించారు. భూమి రిజిస్ట్రేషన్ల సమయంలో బ్యాంక్ ఛార్జ్ ఉన్న భూములపై తలెత్తుతున్న సాంకేతిక సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లతో సమన్వయం చేసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పీఎం స్వ నిధి స్ట్రీట్ వండర్స్ కు అధికంగా సహాయం చేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు. పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంబి, పీఎం విశ్వకర్మ పురోగతిపై సమీక్షించారు. అనంతరం నాబార్డ్ రూపొందించిన 2026-27 ఆదిలాబాదు జిల్లా ఆర్థిక సంవత్సరపు 'పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్' పుస్తకాన్ని కలెక్టర్, పిఓ ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, డిఆర్డీఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, పశు సంవర్ధక శాఖ అధికారి రామారావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఆర్.బి.ఐ ఏజిఎం యశ్వంత్ సాయి, నాబార్డ్ డిడియం అబ్దుల్ రావుఫ్, టి.జి.బి. ఆర్ఎం గిరి నాయక్, సిఈఓ రవి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

### జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి



మల్కాజిగిరి, మార్చి 24,(విజన్ ఆంధ్ర): గృహాలకు శాశ్వత విద్యుత్ పరిష్కారానికి, పర్యావరణ మేలు కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకాన్ని గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్జి మల్కాజిగిరి జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి కోరారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం దీనికి సంబంధించిన ప్రచార వాహనానికి ఆమె జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...కోటి కుటుంబాలకు లబ్ది చేకూర్చేందుకు లక్ష్యంగా ఏర్పాటైన ఈ పథకం క్రింద గృహ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంటు ను ఏర్పాటు చేసుకుని, ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజలు ఈ పథకాన్ని విస్తృతంగా వినియోగించు కుని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలని, ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు హెల్ప్ డెస్క్ 080-46733622, 46733633 అందుబాటులో ఉంటుందన్నారు. టారిఫ్, సబ్సిడీ, అదనపు ఆదాయం లాంటి ఇతర వివరాలకు www.pmsuryaghar.gov.in వెబ్సైటు ద్వారా తెలుసుకోవచ్చని రెనెవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి శేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ ఓం ప్రకాష్, విలాస్ రావు, ఆనంద్, సంతోష్, మోహమ్మద్ మజర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 24 (విజన్ ఆంధ్ర): గద్వాల చేనేత జరీ చీరలు ఎంతో ప్రఖ్యాతి చెందాయని, ఇక్కడి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం గట్టు మండలం ఆరగిద్ద గ్రామంలో పలువురు చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి కలెక్టర్ మగ్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరగిద్ద చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో నేసిన చేనేత చీరలను నేరుగా మార్కెటింగ్ చేసుకోవాలని సూచించారు. సంస్థ కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు వర్కింగ్ క్యాపిటల్ కింద రూ.98 లక్షల రుణాలు ఇవ్వాలని గతంలోనే డిసిసిబి బ్యాంకులో అడగగా రాలేదని సంఘం అధ్యక్షుడు నర్సప్ప కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ ఎల్డీఎం శ్రీనివాసరావుతో మాట్లాడి బ్యాంకు రుణాలు మంజూరు చేయిస్తామని తెలిపారు. చేనేత చీరల తయారీకి కావాల్సిన ముడి సరకు, యంత్రాలు, డిజైనింగ్, తదితర విషయాల గురించి చేనేత కార్మికులు కలెక్టర్ కు వివరించారు. ఒక చీర తయారు చేయడానికి పట్టే సమయం, చీరల డిజైన్ బట్టి ధరలు, నాణ్యత గురించి కార్మికులు సమగ్రంగా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను చేనేత కార్మికులు సన్మానించారు. అనంతరం ఆరిగిద్ద గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఒక ఏరియాలో ఇళ్లమీదుగా ఉన్న హై టెన్షన్ విద్యుత్ తీగల సమస్యను గ్రామస్తులు కలెక్టర్ కు తెలియజేశారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ వారికి తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్మాణంలో ఉన్న వాష్రూమ్స్ ను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగారు. నిర్మాణంలో ఉన్న ఒక ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులు ప్రభుత్వము అందించే రూ.5 లక్షలతో పాటు, తాము జమ చేసుకున్న డబ్బుతో ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో గట్టు మండల ఎంపీడీవో చెన్నయ్య, చేనేత జౌళి శాఖ డివో సుధారాణి, గ్రామ సర్పంచ్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన పై టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 24 విజన్ ఆంధ్ర జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎన్. ఐ. సి సమావేశ మందిరం లో మంగళ వారం జనగణన చార్జి క్లర్క్ లు, టెక్నికల్ అసిస్టెంట్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.జనగణన లో చార్జి స్థాయిలో వారు నిర్వహించవలసిన విధులు గురించి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సెన్సస్ డైరెక్టరేట్ జె. డి లాజర్ బొంతు, ఏ.డి. అర్థ నారి సామిలు వివరించారుకార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ పాల్గొన్నారు

## "బాలరాజా" నీది అవినీతి బాగోతం

### అఖిల పక్షం పేరుతో వసూళ్లు చేసినట్లు కాదు రాజకీయం చేయాడం

### ఆరోపణలను ఋజువు చేయకపోతే క్షమాపణ చెప్పాలి
### విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ పొన్నం నీలిమ రవి గౌడ్



బోడుప్పల్,మార్చి24(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ అఖిలపక్షం పేరుతో అక్రమ వసూళ్లు, బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి ఎలగొని బాల్ రాజ్ గౌడ్ అని ఆయన అవినీతి చరిత్ర బోడుప్పల్ ప్రజలందరికీ తెలుసునని బోడుప్పల్ మాజీ ఎంపీటీసి పొన్నం నీలిమ రవిగౌడ్ అన్నాడు. ఈ మేరకు బోడుప్పల్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తన భర్త పొన్నం రవి గౌడ్ తో కలిసి మాట్లాడారు.గత కొన్ని రోజులుగా ఎలగొని బాల్ రాజ్ గౌడ్ అనే వ్యక్తి తన కుటుంబానికి సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ తమపై ఆరోపణలు చేస్తున్నాడని సదరు ఆరోపణలకు ఋజువులు చూపాలని లేని పక్షంలో న్యాయపరంగా ఎదుర్కొంటమన్నారు.గౌడ సంఘానికి చెందిన ఇందిరానగర్ ఉన్న సెటర్ల కిరాయి గత 7సంవత్సరాల నుండి ఎవ్వరూ అనుభవిస్తున్నారో బహిర్గతం చేయాలన్ని డిమాండ్ చేశారు. బోడుప్పల్ గౌడ సంఘానికి సంబంధించిన ఆస్తులపై బాల్ రాజ్ గౌడ్ తో పాటు మరికొందరు వ్యక్తులు వ్యక్తిగత ఆరోపణలు చేయాడం వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశాలను త్వరలోనే బట్టబయలు చేస్తామని చెప్పారు. తమ తాతల నుండి క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నామని ఏ రోజు కూడా కబ్జా ఆరోపణలు రాలేదని నిష్పక్షపాతంగా ప్రజా సేవలో కొనసాగామని రాజకీయాల కోసం తమ ఆస్తులను త్యాగం చేశామే కానీ ఏ రోజు అక్రమ సంపాదనపై ఆదారపడలేదని బదులిచ్చారు.రాజకీయ దుర్మదురులమని చెప్పుకుంటూ.ఇండ్లపైకి రావడం సిగ్గు చేటన్నారు.దాడులకు దౌర్జన్యాలకు అమాయకుల ఇండ్లపై వస్తే తగిన బుద్ది చెప్తామన్నారు.

## గ్యాస్ సరఫరాలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### గృహ వినియోగదారులకు ఇబ్బందులు రావొద్దు.
### గ్యాస్ గోదాంలో తనిఖీలు చేసిన,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గ్యాస్ సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. సీతారాంపూర్ లోని నిర్మల భారత్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో మంగళవారం ఆకస్మిక చేశారు. గృహ వినియోగదారుల, వాణిజ్య పరమైన సిలిండర్ల బుకింగ్, స్టాక్ నిల్వలు, రోజు వారీ సరఫరా తదితర వివరాలు ఆరా తీశారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆస్పత్రులకు సరఫరా అవుతున్న సిలిండర్లు, వాణిజ్యప్రమైన, గృహ అవసరాల సిలిండర్ల సరఫరా వివరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించినా, అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. స్టాక్ నిలువలు, బుకింగ్ సంఖ్య తదితర వివరాలను ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి తెలియజేయాలని డీలర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు ప్రజలలో అవగాహన పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల ఆర్ సి మార్చి 24(విజన్ ఆంధ్ర) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ సిబ్బందికి అలాగే ప్రజలకు క్రమంగా క్షయ వ్యాధి (టీబీ)పరీక్షలు నిర్వహించి, డయాలసిస్ చేయాల్సిందిగా వైద్య అధికారులకు ఆదేశించారు. క్షయవ్యాధి (టీబీ) పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, సమయానికి పరీక్షలు చేయించుకొని సరైన చికిత్స తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన పేర్కొన్నారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలను పాటించడం ద్వారా వ్యాధిని త్వరగా నియంత్రించవచ్చని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. టీబీ లక్షణాలు, నివారణ చర్యలు, ఉచిత పరీక్షలు మరియు చికిత్సపై వైద్య అధికారులు ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలకు క్షయ వ్యాధి పట్ల పూర్తి స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలకు సందేశాన్ని చేరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ఐవీ&నూ డా. సుజాత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాంసం వృత్తిదారుల సమస్యలు పరిష్కరిస్తాం

## -- డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 24 విజన్ ఆంధ్ర కార్పొరేషన్ పరిధిలో మాంసం వృత్తిదారుల సమస్యలను పరిష్కారం చేస్తామని డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. ఆయన నివాసంలో జిల్లా మాంసం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు మంగళగిరి విజయబాబు, ప్రధాన కార్యదర్శి జమాల్పూర్ రవీందర్, కోశాధికారి జమాల్పూర్ నరేష్, కార్యవర్గ సభ్యులు జమాల్పూర్ లక్ష్మీనారాయణ, సభ్యులు దత్తేంద్ర జీలు కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మహబూబ్నగర్ పట్టణంలో గత 40 సంవత్సరాల నుంచి స్లాటర్ హౌస్ లేక ఇబ్బందులు పడుతున్నామని మాంసం వృత్తిదారుల సంఘం నాయకులు డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం ఆరు కోట్ల 20 లక్షల వ్యాయామంతో చిన్నదర్పల్లి గోదాముల సమీపంలో స్లాటర్ హౌస్ పనులను చేపట్టిందని వివరించారు. ఈ పనులు పూర్తిస్థాయిలో జరగక వధశాల( స్లాటర్ హౌస్) నిర్మాణం పనులు పెండింగ్లో ఉన్నాయి. వాటిని పూర్తి చేసి మాంసం విక్రయ వృత్తి దారులకు ఉపయోగంలోకి తీసుకువచ్చేలా అధికారులతో పని చేయించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ స్లాటర్ హౌస్ పై ప్రత్యక్షంగా సుమారు 2000 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని. పరోక్షంగా 20,000 మంది దాకా ఉపాధి పొందే అవకాశం ఉన్నట్లు తెలిపారు. స్లాటర్ హౌస్ లేకపోవడం వల్ల పట్టణంలో ఇండ్ల మధ్య గొర్రెలు మేకలను వధించి మార్కెట్ ప్రాంతాలలో ఉంచుకుని విక్రయాలు జరుపుతున్నామని. పట్టణంలోని ప్రజలు మా వృత్తిదారులపై పలుచోట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని. వదశాల భవన నిర్మాణం పూర్తయినప్పటికీ చిన్న చిన్న పనులు పెండింగ్లో ఉండటం వల్ల ఆ భవనం ఉపయోగం లేకుండా ఉందని మాపై దయవుంచి వదశాల నిర్మాణం పనులు పూర్తి చేయించి మా వృత్తిదారులకు అందించగలరని కోరారు. అదేవిధంగా పట్టణంలో మటన్ మార్కెట్లు ఏర్పాటు చేసి మా వృత్తి దారుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి స్లాటర్ హౌస్ ప్రాంతాన్ని పరిశీలించి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో కలిసి త్వరగా స్టార్టర్ హౌస్ ఉపయోగంలోకి తీసుకువస్తానని చెప్పారు.

# క్షయ రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పుట్ల శ్రీనివాస్

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చ్24,(విజన్ ఆంధ్ర)ప్రపంచ క్షయ దినం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చందం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా క్షయ నివారణ అధికారి డా.కళ్యాణ్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా.పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ రహిత జిల్లా కోసం ప్రజలు భాగస్వామ్యం తో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈసందర్భంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ రెండవ దశ వందరోజుల కార్యక్రమం ను అయన ప్రారంభించాడు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత మొబైల్ ఏ ఐ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్ రాహుల్,డా.వివిధ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. వేణుగోపాల్ రెడ్డి,డాక్టర్ కృష్ణకుమారి డా.రవి ప్రసాద్ చందం పేట సర్పంచ్ మహ్మద్ సాదిక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. రాజేష్,జిల్లా క్షయ నివారణ కార్యక్రమం సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు. జిల్లా లో క్షయ నిర్మూలన కార్యక్రమం లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి అవార్డు లు,ప్రశంస పత్రాలు అందించారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ, వేసవి కాలంలో పిల్లల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -- జిల్లా ఎస్పీ డి. జానకి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 24 విజన్ ఆంధ్ర మాదక ద్రవ్యాల నివారణ, రవాణా, వేసవిలో పిల్లల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ డి.జానకి అన్నారు. మంగళవారం అడ్డాకల్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి మరియు స్టేషన్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండి, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్ (గాతీ-తీఙజవ-ాశ్రీఙజవ)" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి అని, హెల్మెట్ వినియోగం, అతివేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే విషయాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇకపోతే, ప్రస్తుతం ప్రారంభమవుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, చిన్నపిల్లలు సెలవుల సమయంలో అజాగ్రత్తగా ప్రమాదకర చర్యల్లో పాల్గొనకుండా ఉండేలా తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అడ్డాకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కి సూచించారు. ముఖ్యంగా నీటి ప్రాంతాలు, అగ్ని సంబంధిత ప్రమాదాలు మరియు ఇతర అనవసర కార్యకలాపాల నుండి పిల్లలను దూరంగా ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డాకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఊసే లేదు

**-- మరణించినప్పుడు కుటుంబానికి ఎక్స్-గ్రేషియా 25లక్షలు, వృద్ధాప్యంలో పింఛన్ 6వేలు ఇవ్వాలి.**

**-- ప్రమాదాలు అనారోగ్యం సమయంలో ఆర్థిక సహాయం అందజేయాలి.**

**-- ఫీల్డ్లో ప్రాణాలను పణంగా పెట్టి వార్తలు సేకరించే జర్నలిస్టులకు తక్షణమే రక్షణ కల్పించాలి.**

**-- ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం మీడియాను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు.**

**-- జర్నలిస్టుల భద్రత సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.**

**-- తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్పి) యూత్ అధ్యక్షులు జి.రవికుమార్**



మహబూబ్ నగర్ రూరల్ మార్చి 24 విజన్ ఆంధ్ర బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమ నిధి, ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్ ముచ్చటే లేదని వనపర్తి జిల్లా టిఆర్పి యూత్ అధ్యక్షులు జి. రవికుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జర్నలిస్టులు ప్రజల కోసం నిజాలను వెలికితీసే బాధ్యతను తీసుకుంటారని, రాష్ట్ర బడ్జెట్ లో రక్షణగా ఉండే జర్నలిస్టుల సంక్షేమ నిధిని కోసం ప్రస్తావించకపోవడం చాలా దురదృష్టకరం. ఇది జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమనిఆరోపించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే జర్నలిస్టులకు ప్రభుత్వం బడ్జెట్లో మొండిచేయి చూపిందని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో త్వరలోనే తీపి కబురుచెబుతామని, ఉద్యోగులతో సమానంగా హెల్త్కార్డులు ఇస్తామని పదేపదే చెప్పిన సర్కారు బడ్జెట్లో మాత్రం వాటి ఊసే ఎత్తలేదని తెలిపారు. కనీసం జర్నలిస్టుల ప్రస్తావన కూడా బడ్జెట్లో ఎక్కడా లేకపోవడం పట్ల పాత్రికేయ సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయని కోరారు. చనిపోయిన పాత్రికేయుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, హెల్త్కార్డులు, వివిధ పథకాల్లో జర్నలిస్టులకు ప్రాధాన్యతనివ్వడం వాటి సంక్షేమలను తక్షణమే కొనసాగించాలని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వంపైనా జర్నలిస్టులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని సూచించారు. ఈ బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమానికి తగిన చర్యలు చేపడుతుందని అందరూ ఆశించారు. కానీ,సంక్షేమ నిధిని కేటాయిస్తామని చెప్పి చిల్లి గవ్వ కూడా కేటాయించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్లో జర్నలిస్టులకు వారి సంక్షేమానికి న్యాయం చేయాలని కోరారు.

# తిప్పర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

## ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందే విధంగా పని చేయాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చ్24,(విజన్ ఆంధ్ర)నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని తిప్పర్తి పోలీస్ స్టేషన్ను వరుసగా రెండో రోజు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో సిబ్బంది పని తీరు,స్టేషన్ పరిధిలోని పరిస్థితులను,ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్ మేనేజ్మెంట్,ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్ విభాగం,లాక్ అప్,ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను ఆయన పరిశీలించి,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసారు. కేసుల దర్యాప్తు లో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి,చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని,బ్లూ కోల్ట్,పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించి,మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్,డయల్100 సేవల వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే,అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా,పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా,జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్,ట్రిపుల్ రైడింగ్,మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ శంకర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిబి వ్యాధి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 24 (విజన్ ఆంధ్ర) : టీబీ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ డి స్వర్ణకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఐడిఓసి కాంప్లెక్స్ వికారాబాద్ నందు టీబీ అవగాహన ర్యాలీని ముఖ్య అతిథి అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి ప్రారంభించాం

ు. ఈ ర్యాలీలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, మహావీర్ వైద్య కళాశాల వైద్య విద్యార్థులు, బృంగి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టీబీ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం టీబీ చికిత్స పొందుతున్న రోగులకు యజ్ఞ ఫౌండేషన్ వారి సహకారంతో పోషకాహార కిట్లను ఉమా శంకర్ ప్రసాద్ అడిషనల్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రసంగిస్తూ టీబీ వ్యాధి సాధారణంగా ఒకరి నుండి మరొకరికి గాలి ద్వారా వ్యాపిస్తుంది. టీబీ వ్యాధి లక్షణాలు జ్వరము, తేమడతో కూడిన దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడడం, ఆకలి తగ్గిపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే




దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని తెలిపారు. టిబి వ్యాధి సోకిన వారు వైద్యుల సూచనల మేరకు పూర్తి చికిత్స తీసుకోవాలి. చికిత్స కాలం 6 నుండి 8 నెలల వరకు ఉంటుంది. వైద్య సిబ్బంది టిబి నిర్ధారణ అయిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ పూర్తి చికిత్స తీసుకునే విధంగా చూడాలి. కుటుంబ సభ్యులు కూడా టిబి రోగి పూర్తి చికిత్స తీసుకునే విధంగా జాగ్రత్తపడాలి. చికిత్స కాలంలో రోగికి మంచి పోషకాహారం అందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహావీర్ వైద్య కళాశాల డాక్టర్ సుబశ్రీ, వైద్య విద్యార్థులు బృంగి కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్రప్రియ, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

# ఖమ్మం నగరంలో కాగడాల ప్రదర్శన

ఖమ్మం మార్చి 23 (విజన్ ఆంధ్ర) నిజమైన దేశభక్తులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మయూరి సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య ,అరుణోదయ జిల్లా అధ్యక్షుడు యోగానందం మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాద చర్యలు నిరసిస్తూ, భారత్ అమెరికాతో చమురు వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, ఇరాన్ పై అమెరికా- ఇజ్రాయెల్ దాడులను ఆపాలని, ప్రపంచ శాంతిని వెలుగెత్తి చాటుతూ ఐక్యంగా పోరాడాలన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. ప్రతీయేటా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని, ఐదేళ్లలో రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ సిఫారసులను పునః పరిశీలించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రించాలని కోరారు. నేటికీ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లు అమరులై 95 ఏండ్లు కావొస్తుందనీ, నేటి వారి మార్గం అనుసరణీయమని అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై కొట్లాడాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ అభివృద్ధి నిధుల వినియోగంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనుదీప్




ఖమ్మం, మార్చి- 24( విజన్ ఆంధ్రా)ప్రణాళిక ప్రకారం ఎస్సీ అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో వినియోగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ శాఖలలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, రోడ్లు భవనాల శాఖ, ప్లానింగ్, మిషన్ భగీరథ, ఎన్పీడీసీఎల్, ఎస్సీ అభివృద్ధి శాఖ, మొదలగు వివిధ శాఖల పరిధిలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ నిధుల వినియోగంపై చర్చించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశార ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, సిపిఓ ఏ. శ్రీనివాస్, డిడబ్ల్యూఓ వేల్పుల విజేత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిఆర్డీవో కె. శ్రీరామ్, పిడి హౌసింగ్ బి. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పోలీస్, విద్యుత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రక్తదాన శిబిరం

ఖమ్మం మార్చ్ 24 ( విజన్ ఆంధ్రా) స్థానిక కవిత డిగ్రీ కళాశాల ఖమ్మం నందు ఈరోజు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్(రక్తదాన శిబిరం) నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి మరియు పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రోజా రాణి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు కూడా రక్తదానంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఖమ్మం టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ రక్తదానంపై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 50 మంది వాలంటరీగా బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. జిల్లా చీరూ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పి. ఓ, లు పి. ఎస్ కే జానీ మియా సిహెచ్ రాజేశ్వరరావు మరియు క్యాండిడేట్స్ అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరినీ కూడా అభినందించారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## సహాయ పర్యావరణ ఇంజనీర్ శరత్ చంద్ర



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 24 (విజన్ ఆంధ్ర) : 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి ఆధ్వర్యంలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై అవగాహన కార్యక్రమం ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ మరియు ఎగ్జిబిషన్ సొసైటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్,పరిగి, వికారాబాద్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సహాయ పర్యావరణ ఇంజనీర్ శరత్ చంద్ర పాల్గొని ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు మరియు జీవ వ్యవస్థలకు కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు ప్రత్యామ్నాయ మార్గాల గురించి వివరించారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సుమారు 60 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సుధాకర్ రెడ్డి అధ్యాపకులు, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహాయ పర్యావరణ ఇంజనీర్ శ్రీ శరత్ చంద్ర వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇంతకుముందు మార్చి 16న సెయింట్ జూడ్స్ డి ఎడ్ కాలేజ్ ఫర్ ఉమెన్, వికారాబాద్ లో ఇదే విధమైన కార్యక్రమం నిర్వహించబడింది, దీనిలో సుమారు 80 మంది విద్యార్థులు సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# పక్కాగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దు
## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




జనగామ, మార్చి24(విజన్ ఆంధ్ర):రబీ సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలు నిర్వహణ ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ, మార్కెట్, రవాణా, గ్రామీణాభివృద్ధి, కో-ఆపరేటివ్ , తదితర శాఖల అధికారులతో మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మినీ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాలకు వచ్చే ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలన్నారు.అన్ని కేంద్రాల్లో ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.కేంద్రాలకు ఏ రోజు వచ్చే ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.
రైతులు వారి ధాన్యాన్ని ఏ రోజు తీసుకురావాలో వ్యవసాయ అధికారులు తప్పకుండా టోకెన్ ల ద్వారా తెలియజేయాలన్నారు.అలాగే టార్ఫాలిన్లు, ధాన్యాన్ని తూర్పార పట్టే యంత్రాలు, గన్నీ సంచులు, వెయింగ్ మెషీన్ లు, తదితరాలు పరికరాలు అన్నీ కొనుగోలు కేంద్రాలలో సరిపడా అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.
ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన బృందాల చే ఆకస్మిక తనిఖీ లు చేపించి కొనుగోలు ప్రక్రియ ను పర్యవేక్షణ చేయాలన్నారు ఈ సమావేశంలో డిఆర్డిఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోనీ, డీఎం సీఎస్ హతీరాం, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తమ్మినేనిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఎం జిల్లా నాయకులు




జనగామ,మార్చి24(విజన్ ఆంధ్ర): ఇటీవల అనారోగ్యానికి గురై ఏ ఐ జి ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన తర్వాత సిపిఎం రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రంని సిపిఎం జనగామ జిల్లా నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాతమ్మినేని వీరభద్రం జనగామ జిల్లా పార్టీ నిర్వహిస్తున్న కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా పట్టుదలతో పని చేయాలని సూచించారు. తమ్మినేని కలిసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, పార్టీ కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, పార్టీ నాయకురాలు మోకు భవాని పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4 నుంచి నగరంలో మెడికాల్ హైదరాబాద్-26 ప్రదర్శన




హైదరాబాద్, మార్చి 24 (విజన్ ఆంధ్ర) : దేశంలో అతిపెద్ద వైద్య పరికరాల ప్రదర్శనగా పేరుగాంచిన మెడికాల్ తన 46వ ఎడిషన్ తో మళ్లీ హైదరాబాద్ రానుందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను రెండు దశాబ్దాలుగా అనుసంధానిస్తున్న ఈ ప్రదర్శన 20 ఏళ్ల ప్రయాణానికి గుర్తుగా నిలుస్తోందని అన్నారు. ఏప్రిల్ 4, 5, 6 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో నిర్వహించబడనున్న మెడికాల్ హైదరాబాద్-2026లో 300కు పైగా ఎగ్జిబిటర్లు పాల్గొననున్నారని తెలిపారు. అలాగే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర మరియు పరిసర ప్రాంతాల నుండి 6 వేలకు పైగా వైద్యులు, ఆసుపత్రి యజమానులు, ఆరోగ్య రంగ నిర్ణయాధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు.

# విద్యా, వైద్య రంగాల్లో నాణ్యతే లక్ష్యం : కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో మార్చి 25(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ఆదర్శ కేంద్రాలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, మందుల గది, ప్రయోగశాల, ఇన్‌పేషెంట్ విభాగం, స్టాక్ రిజిస్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలిస్తూ రోజువారీ రోగుల సంఖ్యపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కుక్క కాటు టీకా కోసం వచ్చిన బాలుడితో మాట్లాడి, టీకాలు అందుబాటులో ఉన్నాయా అని విచారించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఎక్కడికి రిఫర్ చేస్తున్నారో, అంబులెన్స్ సౌకర్యం ఉందా అనే అంశాలపై ఆరా తీశారు. తనిఖీ సమయంలో మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడంపై వివరణ కోరగా, క్షేత్రస్థాయి పర్యటనలో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. కొంతమంది సిబ్బంది యూనిఫాం ధరించకపోవడాన్ని గమనించిన కలెక్టర్, విధి సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డిప్యూటేషన్‌పై అధిక సంఖ్యలో సిబ్బంది పనిచేస్తున్న విషయంపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తదుపరి



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆయన, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలిస్తూ, రాబోయే పరీక్షలకు క్రమబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉపాధ్యాయులు ముఖ్యాంశాలపై దృష్టి సారించి విద్యార్థులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని పరిశీలించారు. కొన్ని పదార్థాలు అందుబాటులో లేకపోవడంపై ప్రశ్నించి, వడ్డించిన ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను తనిఖీ చేశారు. వంటల్లో ఉప్పు అధికంగా ఉన్నట్లు గమనించి, సరిపడ మోతాదులో ఉపయోగించాలని సూచించారు. మెనూ ప్రకారం అన్ని పదార్థాలు తప్పనిసరిగా వండాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాజా కూరగాయలు వినియోగించాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, ఆర్‌ఓ ప్లాంట్ నుంచి వచ్చే నీటిని శుభ్రత పనులకు వినియోగించాలని ఆదేశించారు. పాఠశాలలో ట్యాపుల లీకేజీ గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆరోగ్య కేంద్రాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ముఖ్య కేంద్రాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం అత్యవసరమని చెప్పారు. ఆసుపత్రుల్లో సమయానుకూల వైద్య సేవలు, ఔషధాలు అందుబాటులో ఉండాలని, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. లోపాలు గుర్తించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మెడికల్ అధికారి ప్రియాంక, ప్రధానోపాధ్యాయురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఫార్మా సెజ్‌లకు ప్రాధాన్యం



ఖమ్మం బ్యూరో మార్చ్ 24 (విజన్ ఆంధ్ర)దేశంలో ఔషధ రంగ అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక మండలులు (ఎస్‌ఈజెడ్‌లు/సెజ్‌లు) కీలకంగా మారుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందిలోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణకు రెండు ఫార్మా సెజ్‌లుదేశవ్యాప్తంగా ప్రస్తుతం 15 ఫార్మా ఎస్‌ఈజెడ్‌లు నోటిఫై అయ్యాయని కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఫార్మా రంగ అభివృద్ధికి ఇవి కీలకంగా మారుతున్నాయి. ఈ సెజ్‌లలో మొత్తం 56 ఔషధ యూనిట్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అదనంగా దేశంలోని ఇతర ఎస్‌ఈజెడ్‌లలో ఫార్మా, బయోటెక్ రంగాలకు చెందిన 116 యూనిట్లు పనిచేస్తున్నాయి. పోలెపల్లి, లింగోజిగూడెం సెజ్‌లు కీలకంమహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలెపల్లి గ్రామంలో టీఎస్‌ఐఐసీ ఆధ్వర్యంలో 101.17 హెక్టార్లలో ఫార్మా ఫార్ములేషన్ ఎస్‌ఈజెడ్ 2007లో ఏర్పాటు చేశారు. ఇందులో 14 యూనిట్లు పనిచేస్తున్నాయి. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెంలో డివిస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో 50.946 హెక్టార్లలో మరో ఫార్మా సెజ్ 2019లో నోటిఫై అయింది. ఇందులో ఒక యూనిట్ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ప్రైవేటు పెట్టుబడులతో ఎస్‌ఈజెడ్‌ల ఏర్పాటుఎస్‌ఈజెడ్ చట్టం-2005, నిబంధనలు-2006 ప్రకారం ఈ సెజ్‌లు ప్రధానంగా ప్రైవేటు పెట్టుబడుల ఆధారంగా ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా వ్యక్తులు కూడా ఎస్‌ఈజెడ్‌లను స్థాపించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సిఫార్సుల మేరకు బోర్డ్ ఆఫ్ అప్రూవల్ ప్రతిపాదనలను పరిశీలిస్తుందని వివరించారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



కొత్తగూడెం బ్యూరో మార్చి 25(విజన్ ఆంధ్ర)సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. ఆర్. కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెస్ట్ ఫిజిషియన్ డా. రత్నాకర్, హెల్త్ డాక్టర్ డి. లలిత మాట్లాడుతూ, 1882 మార్చి 24న డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికి కారణమైన మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ బ్యాక్టీరియాను కనుగొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "అవును! మనం టీబీని అంతం చేయగలం!" అనే నినాదంతో ఈ ఏడాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టీబీపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రెండు వారాలకు మించి కొనసాగే దగ్గు, బరువు తగ్గడం, సాయంత్రం జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు టీబీకి సూచనలని తెలిపారు. వీటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సరైన చికిత్సతో టీబీ పూర్తిగా నయం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో చెస్ట్ ఫిజిషియన్ డా. రత్నాకర్, హెల్త్ డాక్టర్ డి. లలితతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లా సాధన లక్ష్యంగా చర్యలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్




ఖమ్మం, మార్చి- 24 (విజన్ ఆంధ్ర)టీబీ రహిత జిల్లాగా ఖమ్మంను తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలాజీ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 100 రోజుల వ్యవధిలో హై రిస్క్ ఉన్న 94 గ్రామాలలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టి అనుమానితులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షల ద్వారా టీబీ వ్యాధి నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. టీబీ వ్యాధి నిర్ధారణ జరిగిన ప్రతి ఒక్కరికి వెంటనే చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. టీబీ ని గుర్తించి, చికిత్స అందించాలని అన్నారు. జాతీయ టీబీ కార్యక్రమం క్రింద గతంలో అనేక స్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలో అమలు చేశామని అన్నారు. ప్రస్తుతం జరిగే స్క్రీనింగ్ మరింత మెరుగ్గా జరగాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఈ స్క్రీనింగ్ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ, కార్పోరేషన్, పంచాయతీ పాలక వర్గాలు భాగస్వామ్యం కావాలని అన్నారు. పోలియో తరహాలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం విస్తృతంగా జరగాలని అన్నారు. 94 గ్రామాలలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి టీబీ స్క్రీనింగ్ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చే టీబీ కేసులను ఏఐ ద్వారా విశ్లేషించి 94 హైరిస్క్ గ్రామాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ గ్రామాలలో స్క్రీనింగ్ విజయవంతం చేయడం ద్వారా టీబీనీ నిరోధించవచ్చని అన్నారు. టీబీ రహిత ఖమ్మం జిల్లా సాధన లక్ష్యంగపోలియో తరహాలో టీబీ ని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు. టీబి నిరోధకంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచిన వైద్యారోగ్య శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. టిబి చికిత్సకు సంబంధించిన మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, వైద్యుల సూచనల మేరకు మందుల కోర్సు పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వాడాలని అన్నారు. టీబీ రహితంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని, దీని సాధన కోసం అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, వైద్యులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డ్రగ్స్ అసోసియేషన్ వారు అందించిన నిక్షయ మిత్ర న్యూట్రీషన్ కిట్లను రోగులకు అందించారు.

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ



జనగామ, మార్చి24(విజన్ ఆంధ్ర):ప్రపంచ క్షయవ్యాధి (టిబి) దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లాలో నెహ్రూ పార్క్ నుండి బస్ స్టాండ్ ఎక్స్ రోడ్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. మల్లికార్జునరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనలో ప్రజల అవగాహన అత్యంత ముఖ్యమని, ప్రారంభ దశలోనే గుర్తింపు మరియు పూర్తి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నిర్ధారణ మరియు చికిత్స సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో క్షయవ్యాధి పట్ల చైతన్యం పెంపొందించి, సమయానికి వైద్య సేవలు పొందేలా ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ ర్యాలీలో డా అశోక్ కుమార్, టీబీ ప్రోగ్రాం ఆఫసర్, డా శ్రీ హర్ష, డా శ్యామ్ కుమార్, డా కమల్ హస్సన్, డెమో ప్రభాకర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొని క్షయవ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు మరియు చికిత్సపై అవగాహన కల్పించారు.

# కొత్తగూడెం జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నిరాహార దీక్ష




కొత్తగూడెం బ్యూరో మార్చి 25(విజన్ ఆంధ్ర)కార్మిక సమస్యల పరిష్కారానికి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా దీక్ష శిబిరాన్ని ప్రారంభించి, కార్మిక హక్కుల సాధనకు పోరాటాలు తప్పనిసరని అన్నారు. సింగరేణి కార్మికుల సొంత ఇల్లు పథకం, మెడికల్ బోర్డు, డిప్యూటేషన్ సమస్యలు, కనీస వేతనాల చెల్లింపు వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం స్పందించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్మికులు జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జీఎంకు సమర్పించారు.

# ఎస్సి, ఎస్టీ పిసిఆర్, అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్





ఖమ్మం, మార్చి- 24 ( విజన్ ఆంధ్ర)జిల్లాలో ఎస్సి, ఎస్టీ ప్రివెన్షన్ అఫ్ అట్రాసిటీ (పిఓఏ), పౌర హక్కుల పరిరక్షణ (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ -పిసిఆర్) యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి వివిధ సమస్యలపై జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందించిన వివరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమ్మ సేవ ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలు దృష్ట్యా అందులో ఉన్న నిరాశ్రయులకు, అనాధలకు గుర్తింపు పత్రాలు ఆధార్, ఇతరత్రా లభించేలా నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యల్లో జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలు ఇక్కడే త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని, పింఛన్ల జారీ, అవుట్సోర్సింగ్ ఉద్యోగం, పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహించడం, ఖమ్మం నగరం కార్పొరేషన్ 60వ డివిజన్ లో ఉన్న ఎస్సీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం అందించిన విధివిధానాల మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పలు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీలు లబ్ధిదారులకు ప్రాధాన్యత లభించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# దళిత సంక్షేమ పథకాల నిర్లక్ష్యం సహించం

## -- ఎమ్మార్పీఎస్ తెలంగాణ అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 24 విజన్ ఆంధ్ర దళితుల సంక్షేమ పథకాల నిర్లక్ష్యం పై సహించేది లేదని,ప్రభుత్వం వెంటనే స్పందించి అంబేద్కర్ అభయ హస్తం పథకం వెంటనే అమలు చెయ్యాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ అధ్యక్షుడు ఐతీ.మల్లెపోగు శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పెద్దెలి జంబులయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని = అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దల్లి జంబలయ్య, రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు ఐతీ మల్లెపోగు శ్రీనివాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నెల 30న హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర జరిగే మాదిగల నిరాహార దీక్ష కార్యక్రమానికి సంబదించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి




రావడంలో ప్రధాన పాత్ర పోషించిన దళితులు. దళితులకు రావలసిన సంక్షేమ పథకాలు మాత్రం అందాలని ద్రాక్ష లాగే మిగిలాయి. ఈ రాష్ట్ర మంత్రివర్గంలో ప్రధాన శాఖలో పదవులు అనుభవిస్తున్నారు. దళిత మంత్రులు దళితుల కు రావాల్సిన పథకాల గురించి నోరు మెదపట్లేదు. మాదిగలకు, మాకు(రెడ్లకు )ప్రత్యేకమైన అనుబంధం ఉందని ప్రతి సందర్భంలో వేదికల పైన మాదిగల పట్ల అపరామైన ప్రేమను గౌరవాన్ని చూయిస్తున్నాడు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి , అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు దళితవర్గాలకు ఏ రకమైన సంక్షేమ పథకాలను కేటాయించ, వారి యొక్క ఆర్థిక అభివృద్ధి, జీవన స్థితులుగా మారుటకు మాదిగలకు ఏం చేశారో రాష్ట్ర మంత్రి ముఖ్యమంత్రి మాకు సమాధానం చెప్పాలి. అందే విధంగా షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఎస్సీ కార్పొరేషన్ శాఖను నిర్లక్ష్యం చేస్తూ దానికి నిధులు కేటాయించకుండా, నిర్లక్ష్యం చేస్తూ కొత్తగా రెడ్డి సంక్షేమ సంఘాలు, బ్రాహ్మణ సమీక్ష సంఘాలు, ఏర్పాటు చేస్తూ వాటికి భవన నిర్మాణాలకు స్థలం కేటాయిస్తూ, ప్రత్యేకమైన నిధులను సమకూరుస్తూ వాటిని కాపాడేందుకు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు,అని సందర్భంగా అన్నారు. అదేవిధంగా కులాల ప్రతిపాదిక ఈ రాష్ట్రంలో పదవులు అనుభవిస్తున్న దళిత మంత్రులు వెంటనే,రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఎస్సీ కార్పొరేషన్ 15 వేల కోట్ల రుణాలను మంజూరు చేయించి, రాష్ట్రంలో ప్రతి నిరుద్యోగ యువతకు,రుణాలు బ్యాంకు షూరిటీ లేకుండా ఇప్పించాలని దళిత మంత్రులు ముఖ్యమంత్రి ని డిమాండ్ చెయ్యాలని తెలిపారు. లేని పక్షంలో ఈ నెల 30 వ ఇందిరా పార్క్ హైదరాబాద్ దగ్గర వేలాది మందితో నిర్వహించే నిరాహార దీక్ష ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం తో పాటు,దళిత మంత్రులకు కూడా కన్ను విప్పు కలిగేలా చేసి సంక్షేమ పథకాలు సాధించుకొనుట కొరకు ఎమ్మార్పీఎస్ పక్షాన ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు పాలమూరు విష్ణు, రాజు, కొండయ్య, కురుమూర్తి, తిరుపతయ్య, చిన్న కురుమూర్తి, నరేష్, రేణుకా, నరేష్, మన్నెం కొండ,ఆంజనేయులు, వెంకటేష్, తిరుపతయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారంలో సింగరేణి వైద్య శిబిరం



సత్తుపల్లి, మార్చి24(విజన్ ఆంధ్ర) సత్తుపల్లి మండల పరిధిలోని అంబేద్కర్ నగర్, కిష్టారం గ్రామం నందు సింగరేణి ఆధ్వర్యంలో వైద్య శిబిరంసత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ అధికారి ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అంబేద్కర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కిష్టారం గ్రామం నందు సింగరేణి వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని కిష్టారం గ్రామస్తులు ఉపయోగించుకున్నారు. గ్రామస్తులకు పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంనందు బీపీ,చక్కెర జబ్బులకు చెందిన రక్త పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో:సింగరేణి వైద్యులు డాక్టర్ కె శివ కుమార్,కిష్టారం వెల్ఫేర్ ఆఫీసర్ సాయిశ్వేత మరియు కిష్టారం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఉద్యమం లా కొనసాగాలి

**జిల్లా లో గేమింగ్, గ్యాంబ్లింగ్, గంజాయి, మాదకద్రవ్యాలు పూర్తికా రూపుమాపాలి**

**విపిఓ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**రోడ్డుభద్రత్త పై బుధ వారం నుండి వారం రోజులపాటు ప్రజాహిత కార్యక్రమాలు.**

**దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటించాలి.**

**ఆన్ సైట్ ఎఫైర్ ల నమోదు పెరగాలి.**

**నమోదైన ప్రతి కేసు పై క్షుణ్ణంగా పరిశీలన.**

**జిల్లా పోలీసు అధికారులచే నెలవారి నేర సమీక్ష సమావేశం.**

**-- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24, (విజన్ ఆంధ్ర) నేరాల నియంత్రణకు, నేర పరిశోధనకు సిసిటివి కెమెరాల పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని ప్రతి గ్రామం నందు ప్రతి పట్టణం నందు సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.




మంగళ వారం ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సమావేశ మందిరం నందు జిల్లా పోలీసు అధికారులచే నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపే దిశగా పోలీసు విధులను చేపట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులను సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ప్రతి గ్రామానికి కేటాయించిన వీపిఓ ద్వారా సమాచార వ్యవస్థల పటిష్టం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు, గ్యాంబ్లింగ్, గేమింగ్ ఇలాంటివి జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. మార్చి నెల చివరి వారంలో అరైవ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతా పై పలు ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సైబర్ క్రైమ్ బాధితులకు తిరిగి డబ్బులు అందే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం పెంచే విధంగా విధుల నిర్వహణ జరగాలని, విధులను నీతి నిజాయితీలను తప్పనిసరి కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లకు మధ్యవర్తుల ను రాకుండా నేరుగా బాధితులతో ఫిర్యాదులను స్వీకరించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ లు నమోదు పెరగాలని తెలిపారు. రౌడీ షీట్లను సస్పెక్ట్ షీటర్ లను తరచూ తనిఖీ చేస్తూ వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్లో వారిగా నెలరోజుల పరిధిలో నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి ఒక్క కేసు పై విచారణ జరిపారు. కోర్టు డ్యూటీ అధికారుల తో ప్రతి వారం సమీక్షిస్తూ కోర్టుల నందు శిక్షణ కరిగే విధంగా దర్యాప్తు లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. కోర్టులలో నందు సరైన శిక్షలు పడినప్పుడు ప్రజలలో పోలీసు పట్ల ఉండే నమ్మకం మరింత పెరుగుతుందని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు వివిధ రంగాలలో ప్రతిభగల పరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు బి సురేందర్ రావు, ఎఎస్పి లు పి మౌనిక, రుత్విక్ సాయి కొట్టే, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్ఓలు, ఐటీ కోర్, డి సి ఆర్ బి, పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూదందా, రూ.50 లక్షలు డిమాండ్ ముగ్గురు అరెస్ట్

**మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**

**నలుగురిపై కేసు, ముగ్గురు నిందితుల అరెస్ట్ ఒకరు పరారీలో**

**మొబైల్ ఫోన్లు స్వాధీనం. మావల ఎస్హెచ్ఓ రాహుల్ కాంత్.( నిందితుల వివరాలు బొజ్జ అజయ్, గంగుల కిరణ్, పిరంగి యోగేష్,**

రాజ్ సిద్ధార్థ్ (పరారీలో))ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల గ్రామం సర్వే నెం.167/1 కు సంబంధించిన భూమిపై అక్రమంగా ప్రవేశించి, యజమాని రాకేష్ శర్మను బెదిరిస్తూ రూ.50 లక్షలు వసూలు చేయడానికి ప్రయత్నించిన ఘటనలో మావల పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వివరాలలో కి వెళితే... మార్చి 1న బొజ్జ అజయ్, గంగుల కిరణ్, పిరంగి యోగేష్, రాజ్ సిద్ధార్థ్ (పరారీలో) కలిసి బాధితుడి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, డబ్బులు ఇవ్వకపోతే ప్రాణహాని కలిగిస్తామని బెదిరించారు. స్థానికుల జోక్యం ఉన్నప్పటికీ తమ బెదిరింపులు కొనసాగించారు. మార్చి 21న అందిన ఫిర్యాదు మేరకు మావల పోలీసులు క్రైం నెం.186/2026 కింద దీచీూ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా బొజ్జ అజయ్ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి ఒక ఆపిల్ ఐఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గంగుల కిరణ్, పిరంగి యోగేష్లను కూడా అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి ఒప్పో,



రియల్మీ మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితుడు బొజ్జ అజయ్ గతంలో కూడా ఇలాంటి నేరాల్లో పాల్గొన్నట్లు బయటపడింది. భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు ముందుగానే కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్కు తరలించారు. పరారీలో ఉన్న రాజ్ సిద్ధార్థ్ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి అని తెలిపారు. ప్రజల ఆస్తి హక్కులను కాపాడటం పోలీసుల బాధ్యతగా భావిస్తూ, భూదందాలు మరియు బెదిరింపులపై కఠిన చర్యలు కొనసాగుతాయని మావల ఎస్హెచ్ఓ రాహుల్ కాంత్ తెలిపారు.

# అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

**మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడినందుకు శిక్ష**

**రూ. 30 వేలు జరిమానా విధించిన న్యాయస్థానం**

**పోక్సో చట్టం కింద తీర్పు వెల్లడి**

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిపై నేరం రుజువుకావడంతో, వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000 జరిమానా విధిస్తూ మంగళవారం (24-03-2026) కఠిన తీర్పునిచ్చారు. అని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండలం లక్ష్మితాండాకు చెందిన ఒక మైనర్ బాలిక (9వ తరగతి) ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న సమయంలో, అదే తండాకు చెందిన నిందితుడు ఆమెను బలవంతంగా గ్రామం బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు వెతుకుతూ వెళ్లగా, గుట్ట దగ్గర ఏడుస్తూ ఉన్న బాలికను కనుగొన్నారు. జరిగిన ఘటనను బాలిక తన తల్లికి వివరించగా, తల్లి వెంటనే 27-02-2020న గోపాల్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వెంటనే కేసు నమోదు చేసిన గోపాల్పేట్ ఎస్సై, రామన్ గౌడ్, అప్పటి సీఐ, సూర్య నాయక్ ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు సాంకేతిక ఆధారాలు, బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రస్తుత సీఐ రత్నం, ఎస్సై జగన్, కోర్టు లైజనింగ్ అధికారి, సిబ్బంది సమన్వయంతో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి కేసును బలపరిచారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో, నేరం నిరూపితమైందని కోర్టు నిర్ధారించి కఠిన శిక్ష విధించింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...సమాజాన్ని కుదిపేసే నేరాలకు పాల్పడిన వారిపై కోర్టులు కఠిన శిక్షలు విధించడం వల్ల నేరస్తుల్లో భయం పెరుగుతుంది. ఇలాంటి తీర్పులు సమాజానికి రక్షణ కవచంలా పనిచేస్తాయి. నేరం చేయాలనే ఆలోచనకే భయపడేలా న్యాయవ్యవస్థ వ్యవహరిస్తోంది. బాధితులకు న్యాయం అందించడంలో పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారు. ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా, ఏ అన్యాయం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటానికి కృషి చేసిన పోలీసు అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్,కోర్టు సిబ్బంది అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు.

# నేరేడ్ మెట్ లోనకిలీ డాక్టర్ పై కేసు నమోదు, రిమాండ్ కు తరలింపు

మల్కాజిగిరి, మార్చి 24,(విజన్ ఆంధ్ర): నేరేడ్ మెట్ లో ఓ నకిలీ డెంటల్ డాక్టర్ గుట్టును పోలీసులు రట్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఓల్డ్ నేరెడ్మెట్లో త్రీ టెంపుల్ సమీపంలో ఉన్న అంజాలిక అనే డెంటల్ క్లినిక్ సంబంధిత శాఖ అనుమతులు లేకుండా నడుపుతున్నట్లు సమాచారం అందింది. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ ఓటి , నేరేడ్ మెట్ పోలీసు లు తమ సిబ్బందితో కలిసి మంగళవారం మధ్యాహ్నం 2:00 గంటలకు ఓల్డ్ నేరెడ్మెట్లోని సత్య ఆదిత్య టవర్స్లో ఉన్న అంజాలిక డెంటల్ క్లినిక్పై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కిషన్ లాల్ గుప్తా కుమారుడు గుప్తా రమేష్ కుమార్ గత కొన్నేళ్లుగా నేరేడ్ మెట్ లో అంజాలిక డెంటల్ పేరుతో క్లినిక్ను నడుపుతున్నాడు. ఆయన బీడీఎస్ చదువుకున్నా, డెంటల్ డాక్టర్ గా చలామణి అవుతూ తన వద్దకు వచ్చే వారి ఆరోగ్యంతో ఆడుకుంటూవైద్యాన్ని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

మెడికల్ డిగ్రీ గాని, కనీసం టెన్త్ పాస్ అయినట్లు సర్టిఫికెట్ కూడా లేదని పోలీసులు తెలిపారు. దీంతోఈ నకిలీ డాక్టర్ పైకేసు నమోదు చేసి, కోర్ట్ కు రిమాండ్ చేశారు.

# క్షయ (టీబీ)ను జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించాలి



సూర్యాపేట మార్చి 24:(విజన్ ఆంధ్ర)క్షయ (టీబీ)ను జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించి టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలన పై గాంధీ పార్క్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ, సామాజిక వ్యాప్తి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నీ పరికరాలు, పూర్తి స్థాయి చికిత్స తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.20 లక్షల వ్యయంతో మొబైల్ ఎక్స్ రే మిషన్ కొనుగోలు చేసి వాటి ద్వారా జనవరి 2025నుండి జిల్లా వ్యాప్తంగా 52, 901 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వీరిలో 1741 మందికి రోగ నిర్ధారణ కాగా 1356 మందికి చికిత్స పూర్తి అయిందని ప్రస్తుతం 385మందికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. 21 గ్రామ పంచాయితీలను టీబీ ముక్తి గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరిగిందని జిల్లాలో కొత్త కేసులు నమోదవకుండా 21 నుండి 100 టిబి ముక్తి జిపిలుగా, టిబి ముక్తి మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు టిబి వారియర్ లుగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో అవగాహన, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి లక్ష్య సాధన చేరిన పిహెచ్సీ లకు రూ.లక్ష ప్రోత్సాహకాన్ని, జిల్లాలోని మూడు టీబీ యూనిట్ల అభివృద్ధి కొరకై రూ.3లక్షల చొప్పున కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టిబి ముక్తి జీపీలుగా తీర్చిదిద్దిన సర్పంచులను, గ్రామ కార్యదర్శులను, వైద్య సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, ప్రస్తుత ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్, డాక్టర్ నాజియా తబస్సుమ్, హెచ్వోడిలు డాక్టర్ గురు రాజు, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ భట్, డాక్టర్ జనార్ధన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, డిప్యూటీ డియంహెచ్ఓలు డాక్టర్ జి చంద్రశేఖర్, డాక్టర్ మాధవ్ కుమార్, ఆర్డిఓ వేణు మాధవ్, వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం కార్పొరేషన్ ఆఫీస్ ముందు భారీ ధర్నా




ఖమ్మం మార్చ్ 24 (విజన్ ఆంధ్ర)ఖమ్మం నగర ప్రజలపై వేస్తున్న ఇంటి పన్ను ఆర్థిక భారాలను వెంటనే తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని జూవీ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. జూవీ పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు మంగళవారం భారీ ధర్నా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అనంత్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థకు ఆస్తి పన్నులు వేసే అధికారం కట్టబెట్టడం వెనుక మతలబు ఏమిటో ఖమ్మం నగర ప్రజలకు కమిషనర్, మేయర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో వేస్తున్న ఆస్తి పన్నులపై అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉంది అని వెంటనే గత పాలసీ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇంటి పన్నులపై పాత +ూ ఉత్తర్వులను పక్కన బెట్టి మరీ క్రమబద్ధీకరణ పేరుతో ఎడాపెడా నగర ప్రజలపై ఇంటి పన్నులు వేసి వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రస్తుతం వస్తున్న ఇంటి టాక్స్ బిల్లులు చూసి సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. పన్నులు వేసే విధానాన్ని పలు సర్కిల్ గా విభజన చేసి మరీ టాక్స్ లు వేయడం అనాలోచిత నిర్ణయం అని దుయ్యబట్టారు. పన్నులపై వడ్డీ పేరుతో మరింతగా అపరాధ రుసుం వేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు పైగా ఈ సంవత్సరం ఏప్రిల్ ఫస్ట్ నుంచి మరింత ఇంటి పన్నులు పెరుగుతాయి అని మీడియా వస్తున్న వార్తలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం

**- జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సాయిని విజయభారతి**

సిద్దిపేట , విజన్ ఆంధ్ర, మార్చి 24 : బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించి,బాలల బంగారు భవిష్యత్తును కాపాడాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సాయిని విజయభారతి పిలుపునిచ్చారు. సిద్దిపేట పట్టణంలో బాల్యవివాహాలపై అవగాహన కల్పించే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్యవివాహాల అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై సమాజంలో విస్తృత అవగాహన అవసరమని తెలిపారు. బాల్యవివాహాల నిర్మూలన కోసం 1098 టోల్ ఫ్రీ నంబర్కు సమాచారం అందించాలని సూచించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయినా ఇంకా బాల్యవివాహాలు జరుగుతున్నాయి అంటే అది బాధాకరమని అన్నారు. బాల్యవివాహాల వల్ల అమ్మాయిలు,అబ్బాయిల జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు,21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్ బాలికను వివాహం చేసుకుంటే పది సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే




అవకాశం ఉందని హెచ్చరించారు. బాల్యవివాహం చేసిన,చేసుకున్న,ప్రోత్సహించిన వారిపై రెండేళ్ల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువు వయస్సులోనే వివాహం చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రభుత్వాలు బాల్యవివాహాల నిర్మూలనకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని,ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమం అనంతరం బాల్యవివాహాలు నివారిద్దాం అనే సందేశంతో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి బాయిడి లక్ష్మణ్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత,ఝాన్సీ,శశికర్ విజయ్,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

**కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలి**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 24 (విజన్ ఆంధ్ర)యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఏడాది యాసంగి సీజన్ లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని, 3 లక్షల 67 వేలా 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా




పౌరసరఫరాలు, కో-ఆపరేటివ్, డి ఆర్ డి ఓ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం, రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 24 విజన్ ఆంధ్ర 11వ డివిజన్ పోచమ్మ నగర్ కాలనీ బండమీదిపల్లి వడ్డే అలకుంట్ల నాగయ్య మరణించిన విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలియజేసి



రూ 10,000/- వెల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, ఉపేందర్, రామాంజనేయులు, వడ్డే మైబు, అశోక్, వడ్డేర సంఘం సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

